# ఉంప్రయిపోలీస్

రాశ్రులపాటి శ్రీరాంరావు

సెంటర్‌లో ట్రాఫిక్ డ్యూటీ చేస్తు న్న పోలీసు గతుక్కుమన్నాడు — అతడ్ని చూసి — నవ్వబోయి — డ్యూటీలో వుండడంవల్ల నవ్వు ఆపుకునేసరికి బొ్రర ప్రయాసతో ఊగిపోయింది.

"స్టాప్ — రెడ్‌లైట్ కనపడంలే" కసరుకున్నాడు పోలీసు!

"పూజకు పోతున్నా. రెడ్‌లైట్ ఏమి టీ" అని వాహనంతో ట్రాఫిక్ ఐలెండ్ దగ్గరకు వచ్చాడు.

బొ్రర పోలీసుకు ముచ్చెమటలు పోశాయి. కొంచెం దూరంలో తనపైవా డు బాన పోలీసు వున్నాడు. రూల్స్‌ను అట్లా వుల్లంఘిస్తే రూళ్ళకర్ర ఝాడిస్తా డు!

అందుకే కనపడకుండా వుండేందు కోసం బొ్రరపోలీసు ఐలెండు క్రిందికి దిగాడు.

వచ్చినతని వెహికల్ — వెహికల్ కాదు — బలిసిన ఎలుకను ఎక్కి వచ్చాడు!

జీవకారుణ్య సంఘం వాళ్ళు చూస్తే కొంప మునుగుతుంది.

ట్రాఫిక్‌దల్లా లా అండ్ ఆర్డర్ సమస్య అవుతుంది!

"మిస్టర్ — నీకేమైనా మెదడుందా? " అనబోయి ఆటుచూశాడు. మెదడు ఏనుగు తలలో వుంటుందో — వుండదో పోలీసు మెదడులో ఓ పట్టాన అంతుపట్ట లేదు. అందుకని మాట మార్చేసి "నీకేమైనా..." అనబోయాడుగాని ఏమీ తట్టలేదు.

"కావాలంటే ఫైన్ కట్తా — నన్ను అర్జెంటుగా పోనీయ్ పోలీసూ" అన్నాడు అతడు. కానీ పోలీసుకు అర్థమయ్యేసరికి తల ప్రాణం తోకకొచ్చింది. ఎందుకం టే తొండంలోంచి మాటలు డబ్బాలో గులకరాళ్ళు పోసి ఆడించిన చప్పుడుతో వచ్చాయి.

లాభం లేదనుకుని సైగలద్వారా వెస్తా మని చేయి ఎత్తాడు.

ఆ చేయిని చూసి పోలీసూ చేయివూ పాడు ఎందుకైనా మంచిదని!

ఎర్రలైటు వున్నా పోలీసు చేయివూ పేసరికి ట్రాఫిక్ అంతా అన్నివైపుల నుంచి వచ్చేసి గందరగోళం ఏర్పడింది.

బాన పోలీసు దూరంనుంచి చూసి బొ్రరపోలీసు ట్రాఫిక్ కంట్రోల్ చేయ డంలో వైఫల్యం చెందాడనుకుని బుసలు కొడ్తూ వచ్చాడు. ట్రాపిక్ పీఠం (ఐలెం డ్) దగ్గరకు — అతడొచ్చేసరికి ఖచ్చితం గా పావుగంట పట్టేంది — నడిచింది నాలుగు గజాలే అయినా!

మొత్తం ట్రాఫిక్ అంతా పీఠంచు ట్టూ చేరుకుంది. సైకిళ్ళు — స్కూట ర్స్ — కార్లు — వ్యాన్లు — బందోబస్తుకో సం పోతున్న పోలీసువ్యాన్స్ — ఒకటేమి టి? అన్నీ ఆగిపోయాయి! అంతా అస్తవ్యస్తమయింది.




అదే సమయానికి వికలాంగుల ర్యాలీ — అంధుల ప్రొసెషన్ — స్టూడెంట్స్ మానవహారం మూడువైపులనుంచి వచ్చే సి పరిస్థితిని బ్రహ్మప్రళయం వొచ్చేసిన ట్లుగా మార్చేశాయి!

'కంట్రోల్‌రూం' ఎదుటే ఇదంతా జరిగేసరికి కంగారు మరింత ఎక్కువయి ంది.

"కంట్రోల్‌రూం కాలింగ్ — ట్రా ఫిక్ పోలీస్" వైర్‌లెస్‌లో కంట్రోల్‌రూం ఆఫ్. కంట్రోల్ బుల్ అయిపోయింది.

అదే సమయానికి ట్రాఫిక్ పోలీస్ కాలింగ్ కంట్రోల్‌రూం అనడంమూలా న వైర్‌లెస్‌లో కూడా 'కమ్యూనికేషన్ జామ్' ఏర్పడింది.

ఏం చేయాలో ట్రాఫిక్ పోలీసుకు అర్థం కాలేదు. ఏంచేయాలో ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కున్నవాళ్ళకు అర్థంకాలే దు. ఏంచేయాలో పోలీస్ కంట్రోల్‌రూం.

కు కూడా అర్థంకాలేదు.

అతికష్టంమీద అక్కడకు చేరిన బుసలపోలీసు ట్రాఫిక్ పోలీసును 'నువ్వే అంతా గందరగోళం చేశావ్. నిన్ను సస్పెండ్ చేస్తున్నాను' అన్నాడు.

చిన్నపోలీసు మొఖం చిన్నబుచ్చుకుని "నేనేం చేశాను. ఇతడే చేశాడు" అని 'ఎలుకదొర'ను చూపించాడు.

"నువ్వెవరివి?" అని బుసల పోలీసు అడిగాడు.

"కనపడడంలే?" అన్నాడు ఠీవిగా అతగాడు.

"భూమిమీద జానెడువున్నావు — అందులోనా పొట్ట అడ్డం వచ్చింది. నీవెట్లా కనపడ్తావ్?" అని బుసలపోలీసు ఎదుర్రు వెళ్ళ వేశాడు.

"పొట్టలో నాకూ వుంది ప్రాబ్లం! నీది కొంచెం పెద్దసైజు — నాది చిన్నది అంతే" అన్నాడు ఎలుకవాడు!

ఇంతలో లా అండ్ ఆర్డర్ పోలీసులు వచ్చి విజిల్స్ వేశారు సిట్యుయేషన్ కంట్రోల్ వేయడానికి.

ట్రాఫిక్‌వాళ్ళు కోపగించుకున్నారు వాళ్ళ విజిల్స్‌చూసి! విజిల్స్ వేయడం ట్రాఫిక్ పోలీసు ప్రొఫెషనల్ రైట్ అన్న సంగతి మరిచిపోయి శాంతిభద్రతల వాళ్ళు వేసినందుకు నిరసనగా ట్రాఫిక్ వాళ్ళు విజృంభించి వేశారు విజిల్స్!

అసలే రణగొణధ్వని! విజిల్స్ మోతతో అంతా మోతమోత! ఎలుక ఎక్కవచ్చిన వాడికి పెద్దచెవులు కాబట్టే అతనికేమీ శబ్దకాలుష్యం ఎఫెక్ట్ ఇవ్వలేదు. కాని గందరగోళం గుంపులో చెవులు దిబ్బెళ్ళు వేసి ఎవరు ఏమి మాట్లాడుతున్నారో ఎవరికీ అర్థంకాక ఒకరివొకరు నెట్టుకోవడం మొదలెట్టారు. నెట్టుకోవడం వదిలేసి కాసేపటికి కొట్టుకోసాగారు.


పోలీసులు భీకరంగా విజిల్స్ వేస్తున్నారు. పోలీసు వాహనాలవారు మరింత భీకరంగా సైరన్లు మోగించసాగారు.

శాంతిభద్రతలను కాపాడడానికి వచ్చినవాళ్ళు అశాంతితో అతలాకుతలంగా వుడికిపోయి తుపాకులు తీసి తూటాలు మోగించసాగారు.

ఎటుచూసినా తూటాలమయమే కానీ ఎవ్వరూ కొండెక్కలేదు.

అంత జనంలో కూడా ఒక్క తూటాకూడా తగలకపోయేసరికి ఆశ్చర్యపోయి తుపాకులు మార్చి డైరెక్షన్ మార్చి మళ్ళీ తుపాకుల మోత మోగించారు. ఎదురుగ్గా గురిచూసి కొడ్తే ఎత్తుగావున్న ఎలక్ట్రిక్ బల్బులకు తగిలి ఫట్‌ఫట్‌న గాజుపెంకులు అన్నివైపులా చెల్లాచెదురుగా పడ్డాయి.

పగిలిన గాజుపెంకులు బుల్లెట్లకన్నా మంచి ఎఫెక్ట్ ఇచ్చాయి. గాజుపెంకులు తగిలి పౌరాణిక సినిమాల్లో శత్రుసైన్యం మూర్ఛపోయినట్లుగా జనం మూర్ఛపోసాగారు.



శాంతి భద్రతలవాళ్ళు సిట్యుయేషన్ కంట్రోల్ చేసినందుకు గర్వంగా మీసాలు మెలి వేసుకున్నారు.

ట్రాఫిక్‌వాళ్ళు లాఠీలతో మూర్ఛపోయిన వాళ్ళను కొడుతూ ట్రాఫిక్‌ను క్లియర్ చేయసాగారు.

క్రేన్లు వచ్చి మనుషులతోసహా కార్లనూ — స్కూటర్లనూ — వేన్లనూ ఎత్తసాగాయి.

రోడ్డమీద ఏదైనా సర్కస్ స్టార్ట్ కేశారేమోనని చుట్టుపక్కల ఇళ్ళవారు ఇళ్ళపైకెక్కి వడివడి చూడసాగారు.

అతికష్టంమీద అన్నీ క్లియర్ అయ్యాయి. అప్పుడు చూశాడు ట్రాఫిక్ పోలీసు ఎదురుగ్గా వున్నవాడిని! ఎక్కడనో చూసిన జ్ఞాపకం వచ్చింది.

"నిన్నెక్కడో చూశాను. ఏదైనా సినిమాలోనా?" అని అడిగాడు.

"జగమేమాయ" అన్నాడు మూషికదారుడు.

"ఆ సినిమాలోనా?"

"వినాయకచవితి" గుంభనంగా మళ్ళీ గొణిగాడు.

"ఓహో ఆ సినిమాలోనా?"

"ఛట్ — సినిమాలేదు ఏం లేదు — ఇవ్వాళ వినాయకచవితి! కంట్రోల్‌రూంలో పూజ చేస్తున్నారని స్పెషల్‌గా రిక్వెస్ట్‌చేస్తే వెళ్తున్నా" అన్నాడు.

"సార్... నన్ను అనవసరంగా సస్పెండ్ చేశారు!" చిన్నపోలీసు బుసలుకొట్టే పోలీసును బతిమిలాడు కోసాగాడు.

"అదంతా నా మహిమే! చవితి అని తెలిసికూడా పోయిన ఏడాది పూజ చేసుకోకుండా కుడుములు తిన్నావ్ — చంద్రుడ్ని చూశావ్ — అందుకే శిక్ష" అన్నాడు అతడు ఎలుకమీదికి ఎక్కుతూ.

"నేను తిన్నది కుడుములు కాదు — మటన్ బుల్లెట్స్ — అయినా పోయిన ఏడాది అవుతే ఈ ఏడు ఏమిటి శిక్షా?"

"మా దగ్గర కూడా రెడ్‌టేపిజం! అందుకనే ప్రొసీజరల్ డిలే..." ఎలుక ఎక్కి వెళ్ళిపోయాడు.

"ఓర్నీ — పోతున్నోడు — వినాయకుడోయ్" బుసల పోలీసుకు చప్పున తోచింది.

"ఎవడైతేనేం — నా కనవసరంగా సస్పెన్షన్ తెప్పించిండు — ట్రాఫిక్ జామ్‌చేసి!"

* * *

"ఏమిటా మొద్దునిద్ర — పండుగపూట కూడా — వినాయకచవితి పూజ చేసుకోరా?" చిన్నపోలీసు భార్య లేపింది.

ఉలిక్కిపడి లేచాడు. చుట్టూచూసి "అంతా కలేనన్నమాట — డ్యూటీ కరెక్టుగా చేస్తాను కాబట్టే వినాయకుడంతటివాడు మన ట్రాఫిక్ ఐలెండ్ దగ్గరకొచ్చి మాట్లాడక తప్పదు — మరి ఏమనుకున్నావో — ఏమో!" భార్య దగ్గర గొప్పలు పోయాడు పనిష్మెంట్ సంగతి కన్వీనియంట్‌గా ఎత్తకుండా —

గోడమీద క్యాలెండర్‌లోని వినాయకుడు నవ్వుకున్నాడు జాలిగా! ఆయనకు తెలుసు — విఘ్నాలు లేకుండా వుండేందుకు కష్టపడేదీ — తనూ — పోలీసులేనని!

[ట్రాఫిక్ వినాయకుడికి ఈ రచన గుండ్రాయి అంకితం!] *